ANDHRA BHOOMI Phone Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126

Reg. H 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111806

ఉదయం **

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఎజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	60-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	18-26
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
బ్యాలయల్ 249 సెం మీ వరకు సెం.మీ 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు .. 2-00
కంపెనీ టెండర్లు కోర్టు నోటీసులు } సెం.మీ 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } సరి భారి అదనం,
వివరాలకు అడ్వర్ టైజ్ మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

నంపుటి 8 : సంచిక 23 * సికిందరాబాద్ 24 10 1967 మంగళవారం * 6 పేజీలు : 10 పైసలు

శాంతి రక్షణకై ఐక్యరాజ్యసమితిని పటిష్టం చేయడం ఆవశ్యకం

రేడియో ప్రసంగంలో రాష్ట్రపతి జాకిర్ హుసేన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (పి టి ఐ)

ప్రపంచశాంతి, సమృద్ధుల సాధనకు అశాభావం కల్పించేది ఇప్పుడు ఐక్యరాజ్యసమితి మాత్రమేననీ, అందుచేత దానిని పటిష్టం చేయాలనీ రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేడు విజ్ఞప్తి చేశారు

ఐక్యరాజ్య సమితి 21వ వార్షికోత్సవ సందర్భంగా రేడియోలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

ఐక్యరాజ్య సమితి ప్రస్తుతపుతరాన్ని యుద్ధం నుండి కాపాడినది. ఇంతవరకు అది సాధించిన ఫలితాలలో అదిఅత్యంత ప్రధానమైనది. ప్రపంచశాంతికి తీవ్రమైన కొక్కుముప్పు లేర్పడినవని అయిన అన్నారు.

వలసపాలన నుండి ప్రజల విమోచన విషయంలోకూడా సమితి విజయం సాధించింది అయినా యింకా ఆఫ్రికా లో జాతి దురహంకారులు బలవత్తర స్థావరాలలో వలసపాలనను కింద ఉన్న ప్రాంతాలు కొన్ని మిగిలి ఉన్నాయి జాతివివక్షతను వలసపాలనను పూర్తిగా నిర్మూలించడానికై ఇతరుల సహకారంతో కృషిచేయడమే మన అభిమతం అని అయిన అన్నారు.

అభిమానాలతో అవరించి వాగ్వివాదాలు సమూలంగా నిర్మూలించగల యుక్తి మాదిరి పెక్కుపొద్దు ఏర్పడింది. వివిధరాజ్యాల వాయకుల విజ్ఞతవల్ల ప్రపంచశాంతి భంగకరమైన వివిధ సమస్యలను అదృష్టవశాత్తు సమితి పరిష్కారానికి తీసుకురావడం జరిగింది ప్రతి సందర్భంలోను కొంత ముందో వెనుకో పోరాటాన్ని అవిచేయి వడలో ఐక్యరాజ్యసమితి కృతకృత్యమైనది అయినా ఆ సంఘర్షణలకు కారణమైనసమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి

ఆయన యింకా యిలా అన్నారు:

ఐక్యరాజ్యసమితి స్థాపన జరిగినప్పుడు కేవలం 51 దేశాలే ఉన్నాయి అనియా ఆఫ్రికాలోని కొక్కుజాతులకు ప్రాతినిధ్యంలేదు. నేడు 122 జాతులకు సమితిలో సభ్యత్వం వున్నది. అయినా ప్రపంచ లోని అన్ని జాతులకు ఇంకా పూర్తిగా ప్రాతిధ్యం లభించలేదు గత 22సం వత్సరాలలోనే సమితిహెడ్ క్వార్టర్ కు అనుగుణంగా జాతీయత విప్లవం జరిగింది త్వరితగతి వలసపాలనను పెక్కుజాతులకు స్వేచ్ఛ లభించింది. అయినా ఇంకావలసిపాలనక్రింద కొన్ని దేశాలు ఉన్నాయి సమితి యత్నాలు సవ్యంగా వాడబడ లేదు కృషిగతిన వలసపాలనను జాతి వివక్షతను పూర్తిగా నిర్మూలించడానికై మన ఇతరుల సహాయాలతో కృషిజరుపుతున్నాము.

కేరళలో పలు చోట్ల విద్యార్థులపై పోలీసుల లాటీచార్జి

(టివేండ్రం అక్టోబర్ 23 యు ఎస్ ఐ)

కాంగ్రెసుకు అనుబంధమైన కేరళ విద్యార్థి సంఘం గత ఎనిమిది రోజులుగా జరుపుతున్న ఉద్యమం నేడు 45 కళాశాలలకు పండ పాఠశాలకు వ్యాపించింది. మొత్తం రెండు లక్షల మంది పేదుతరగతులకు పోతురు లేదు

అలెప్పీ జిల్లాలో పోలీసులు నేడు లాటీచార్జి జరిపారు.

క్విలన్, (టివేండ్రం నగరాలలో ప్రత్యర్థి విద్యార్థి సంఘాలమధ్య ఘర్షణలు గా యిపారు

క్విలన్ సంఘటనలలో ముగ్గురు విద్యార్థి కాంగ్రెస్ కార్యకర్తలు కత్తి పోట్లకు గురియైనారు వారిని ఆసుపత్రిలో చేర్చారు ఘర్షణలో మరి నలుగురికి స్వల్ప గాయాలు తగిలాయి

(టివేండ్రం లో ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ సాగుతున్నది.

కాలికట్ లో పోలీసు వ్యాన్లు పెరాట్లు రువ్వినందుకు పోలీసులు లాటీచార్జి జరిపారు.

ప్రభుత్వానికి చెందిన జీపులు పైన్లలో గాలి తీసివేశారు.

వాల్లాట్, అలెప్పీ పట్టణాలలో కూడా విద్యార్థులపై పోలీసులు లాటీచార్జి జరిపారు

కిసర్ గోడ్ కళాశాల (విద్యార్థులపై విద్యార్థులు ఘెరావ్ చేయగా పోలీసులు తొలగి పారు

కాలికట్ క్రైస్తవ కళాశాలఉన్నత పాఠశాల ఆవరణలోకి పోలీసులు రెండు సార్లు ప్రవేశించి విద్యార్థులపై లాటీచార్జి చేశారు

లంచం తీసుకున్న సమయంలో బి. డి. వో పట్టివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 23

వరంగల్ జిల్లా మరిపెడ పంచాయతి సమితి ప్రాంతంలో నిర్మాణాల పనులు చేసే కంట్రాక్టరువద్ద సమితి బ్లాక్ డెవలెప్ మెంట్ ఆఫీసర్ మిర్జా మహాబూబ్ అలీ 70 రూపాయలు లంచం తీసుకుంటూ ఉండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు.

నిజామాబాద్ లో తహసీల్దారుగా పని చేస్తూ ఉండగా లంచం తీసుకున్నాడన్న ఆరోపణపై, ఖమ్మంలో ల్యాండ్ రికార్డ్సు అసిస్టెంట్ గా పనిచేస్తున్నప్పుడు లంచం తీసుకున్నాడన్న ఆరోపణపై ఇదే అధికారిపై ప్రమళితదా వ్యవహారాలు ట్రిబ్యునల్ లో ఇదివరకే అభియోగాలు విచారణలో ఉన్నవి.

పాక్ సేనాధిపతితో కుమారమంగళం చర్చలు నేడు ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (యు.ఎస్.ఐ)

పాకిస్తాన్ వర్క్ సేనాధిపతి జనరల్ యూహాయాఖాన్ తో చర్చలు జరిపే నిమిత్తం భారత సాయుధ బలాల అధిపతి జనరల్ వి.పి. కుమారమంగళం రేపు రావల్పిండి వెళ్ళనున్నారు.

జనరల్ కుమారమంగళం తిరిగి ఈనెల 30 వ తేదీ వస్తారు.

"రెడ్ గార్డ్స్" దళం ఏర్పాటుకు ఆర్. ఎస్. పి నిర్ణయం

అలెప్పీ అక్టోబర్ 23 (యు యస్ ఐ)

"రెడ్ గార్డు"లనే పేరుతో వలదళాన్ని నెలకొల్పాలని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నిర్ణయించింది.

కేరళలో అధికారంలోఉన్న ఐక్య సంఘటనలో ఈ పార్టీకూడా భాగస్వామి.

రాష్ట్రంలో వివిధ రంగాలలో ఏర్పడిన కష్ట పరిస్థితి నెదుర్కొనడానికి ఇటువంటి వలంటీరుదళాన్ని నెలకొల్పిన అవసరం ఏర్పడినదని పార్టీ మహాసభలో అమోదించిన తీర్మానంలో వివరించారు.

మంత్రులు ప్రతి రాజకీయ పార్టీల వాయకులు. శాసన సభ్యులతోసహా ప్రవర్తనా నియమావళిని రూపొందించాలనీ, అవినీతి అరోపణల విచారణకు ఏడుగురు సభ్యులతో ఒక దర్యాప్తు సంఘాన్ని నెలకొల్పాలని ఈ మహాసభ విజ్ఞప్తి చేసినది.

శాంతిసాధన కృషికై వర్ధమానదేశాల రాష్ట్రపతి విజ్ఞప్తి

సింహళ గవర్నర్ జనరల్‌కు ఒందు

న్యూఢిల్లీ అక్టోబర్ 23

శాంతిసాధనకు శాంతియుత పరిస్థితులలో సత్వరాభివృద్ధికి వర్ధమాన దేశాలు కృషిచేయాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ అన్నారు

సింహళ గవర్నర్ జనరల్ విలియమ్ గోపాలవ అయనను రాష్ట్రపతి గౌరవార్థం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ గత దశాబ్దకాలంలోను పరిస్థితులు ఎంతగానో మారాయని ఇండియా సింహళ మధ్య వర్ధమాన దేశాలు ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని డాక్టర్ జాకిర్ హుసేన్ అన్నారు.

సింహళ భారతదేశ సంబంధాలు చిరకాలం నాటివని. యీ సంబంధాలు ఇంకా సుదృఢం కాగలవని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తపరిచారు.

యు. పి. సి సెషన్లు ముగ్గురు జీనామాపై ఢిల్లీ చర్చల వైపల్యం

న్యూఢిల్లీ అక్టోబర్ 23 యు ఎస్ ఐ

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని డి ఎస్. ఎస్ పి మంత్రుల రాజీనామా ప్రతిపత్రం ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రతినిధులు చేపట్టిన ఎస్ పి నాయకులతో జరిపిన చర్చలు విఫలమైనాయి జనసంఘ్ అధ్యక్షులు దీనదయాళ్ జనరంజన్ జనసంఘ్ నాయకులు నానాజీ దేశ్ ముఖ్ రెవిన్యూ మంత్రి జనతాంగ్రెస్ నాయకులు శ్రీ ఉదిత్ నారాయణశర్మ యు పి ముఖ్యమంత్రి ప్రతినిధులుగా ఇక్కడకువచ్చి చర్చల అనంతరం తిరిగి లక్నోకు వెళ్ళినారు.

భరిఫ్ పటాలాన్ను డేరాభూమిశిస్తు రెమిషన్ ఇచ్చి. ముఖ్యమంత్రి వాగ్దానాన్ని నిలబెట్టకుంటే తప్ప రాజీనామాలు ఉపసంహరించుకునే ప్రసక్తే లేదని ఎస్ ఎస్. పి. నాయకులు విలేఖరులకు చెప్పారు

శ్రీ మధులిమయే రాజ్ నారాయణ్ ఎస్ ఎం. జోషి ఎస్ ఎస్ పి. తరఫున చర్చలలో పాల్గొన్నారు.

ఇ-2బి ఫికరాలు లేక అతకన్నా తక్కువ కమతాలకు డి వర్గీకరణ భూమి శిస్తులో 50 శాతం వ్యవసాయాభివృద్ధికి రిజర్వుఫండ్ గా ఏర్పాటు చేయగలమని ముఖ్యమంత్రి ప్రతినిధులు సూచించారు.

రెండురూపాయలలోపుగల భూమి శిస్తు మొత్తాన్ని గరిష్ఠరేయాలనీ ఇ-2బి ఫికరాలలోపుభూమి పాలకులకు శిస్తు మినహాయించి తగ్గించాలని ఎస్ ఎస్ పి నాయకులు పట్టుపడుతారు.

రెండు రూపాయలలోపుగల శిస్తు పూర్తిగా రద్దు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించలేదు.

ఇరిఫ్ పటాలు శిస్తు వసూళ్ళు ప్రారంభమైపోయినందువల్ల రాబోయే కాలం నుండి ఇ-2బి ఫికరాలలోపుకమతాలపై శిస్తు వసూలుకు తగ్గించడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అయన ప్రతినిధులు చెప్పారు

ఉత్తరప్రదేశ్ రాజకీయ సంక్షోభ పరిష్కరించడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మధ్యవర్తిత్వం వహిస్తున్నారనే వార్తలయదార్థం కాదని శ్రీ రాజ్ నారాయణ్ చెప్పారు

కమ్యూనిస్టుల వైఖరి

లక్నో (ఆంధ్రభూమి ప్రతినిధి) సమ్మె ఇతర కార్యక్రమాలు ముగిసేవరకు సమస్యలను ఏర్పరచి చర్చించడం సాధ్యం కాదని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ రమేశ్ సిన్హా అన్నారు కమ్యూనిస్టుల కోర్కెలన్నిటిని విధాయక దళ్ ప్రభుత్వం ఒక్కసారిగానే పరిష్కరించాలని ఆయన అన్నారు.

శ్రీ సిన్హా నేడు ముఖ్యమంత్రి నివాసానికి తన పార్టీకి చెందిన ఒక మంత్రితోసహా రాజీనామా చేసిన రాజీనామాలను ఉపసంహరించుకోవలసిందిగా కోరారు.

రిజిస్ట్రార్ ప్రకటనపై వైద్య విద్యార్థుల సంఘం విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 23

ఎమ్ బి.బి ఎస్ మూడవసంవత్సర పరీక్షలను వాయిదా వేసే విషయంలో గత 2 వ తేదీ రాత్రి చేసిన వాగ్దానానికి విరుద్ధంగా నేడు [illegible] విడుదల చేసిన రిజిస్ట్రార్ వైద్య "లోహ మనితెలంగాణా వైద్య కళాశాల విద్యార్థి కార్యాచరణ సంఘం నేడు విమర్శించినది.

కార్యాచరణ సంఘ ప్రతినిధులు నేడు రిజిస్ట్రారును కలుసుకుని ఈవిషయమై మాట్లాడారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ తో మాట్లాడి తన మదిని నిర్ణయాన్ని రేపు సాయంత్రం తెలియజేస్తానని రిజిస్ట్రార్ చెప్పినట్టు విద్యార్థులు తెలియజేశారు.

పెంటాగన్ వద్ద ప్రదర్శకుల అరెస్టు

వాషింగ్టన్, అక్టోబర్ 23 యు పి ఐ

అమెరికా రక్షణ కార్యాలయమైన పెంటాగన్ వద్ద 240 మంది ప్రదర్శకులను సైనికాధికారులు అరెస్టు చేశారు.

శాంతియుత ప్రదర్శన గడువు ముగిసినప్పటికి వెళ్ళిపోనందున ప్రదర్శకులను సైనికులను అరెస్టు చేశారు మెట్లపై పడుకొని పికెటింగ్ జరపడానికిగాను ఈ ప్రదర్శకులు ప్రయత్నించారు.

చేటతో వియత్నామ్ యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు ముగిసి వి

సింగరేణి కార్మికుల సమ్మెపై చర్చలు నేటికి వాయిదా

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్, అక్టోబర్ 23

సింగరేణి కార్మికులసమ్మెసమస్యపై నిన్న ప్రారంభమైనట్లే ప్రాథమిక చర్చలు నేడు కొనసాగలేదు.

పరిశ్రమలమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి ఏర్పాటు చేసిన తాజా చర్చలు తిరిగి రేపు జరగవచ్చునని అనుకుంటున్నారు

40 వేలమంది సింగరేణి గనుల కార్మికుల సమ్మెమట్టుకు కొనసాగుతున్నది.

సమ్మెను శాంతియుతంగా నిర్వహిస్తున్నందుకు గాను కార్మికులను అభినందిస్తూ పార్లమెంటుసభ్యురాలు శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ ఒక పత్రికటనద్వారా కార్మికుల కోర్కెలను అంగీకరించవలసినదిగా ఆమె మేనేజ్ మెంటుకు విజ్ఞప్తి చేసారు

సమస్యను పరిష్కరించడానికి నివేదించాలన్న కేంద్ర సూచనకు మేనేజ్ మెంటు ప్రతినిధులు, కార్మికులు కూడా సుముఖంగా ఉన్నారని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నారు. ఏదో పరిష్కరించాలన్నదానికి నివేదించే విధానాలు గురించి మట్టుకు అభిప్రాయ భేదాలు ఉన్నవని ఆమె తెలియజేశారు. నేడు బోర్డువారు ప్రకటించిన పరిష్కారాలను సింగరేణి కార్మిక సంఘాలు వ్యతిరేకించేట్టు తగు మార్పులతో అమలు జరపడం గురించి పరిష్కరించవలసిన సమస్యలు [illegible] సింగరేణి గనులలో [illegible] స్థితిగతులను గురించి మేనేజ్ మెంటు నాయకులు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈ కోర్కెలకు మేనేజ్ మెంటు అంగీకరించరదనని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నారు.

ఉద్యోగ ధర్మ నిర్వహణలో కార్మికులు చేపడుతున్న ఉద్యమ ప్రభావం గురించి ఆమె వివరించారు.

మజూర్ సభ మద్దతు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (యు ఎస్ ఐ)

సింగరేణి బొగ్గుగనుల కార్మికుల సమ్మెను బలపరుస్తూ హిందీ మజ్దూర్ సభ నేడు ఒక ప్రకటన చేసింది.

సిరూపూర్ పేపర్ మిల్స్‌లో సమ్మె విరమణ

హైదరాబాద్ 23 పి ఎస్ ఎస్

సిర్పూర్ కాగజ్‌నగర్‌లో విప్లవ సమ్మె ప్రారంభించిన 300మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మె విరమించినట్లు వార్తలందాయి. సిర్పూర్ పేపర్ మిల్లులో పనిచేసే వారిలో సరిసమాన జీతాలు పెంచవలసినదిగా కోరుతూ నిన్నసమ్మె ప్రారంభించారు.

ఉద్యోగులకు వాయిదా పద్ధతిపై ఖాదీ వస్త్రాల అమ్మకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 23

ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డులో నిల్వలు చేరుకుపోయిన ఖాదీ వస్త్రాలను నెలవారీ జీతం వచ్చే ఉద్యోగులకు వాయిదాల పద్ధతిపై ఇస్తారు. దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 30వ తేదీ వరకు ఖాదీ వస్త్రాలపై ఇచ్చే 20 శాతం రిబేటు కాక యీ పొదుపు పథకాన్ని అదనంగా కల్పిస్తున్నారు.

ఖాదీ వస్త్రాల విక్రయం పెంచడానికి గాను కొనవలసిన చర్యలపై పరిశ్రమల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి ఖాదీ పరిశ్రమల బోర్డు అధ్యక్షులు శ్రీ కాట్టం శ్రీరామమూర్తి రాష్ట్ర సచివాలయంలో నేడు చర్చలు జరిపారు.

సుమారు 60 లక్షల రూపాయల విలువగల వస్త్రాలు నిల్వ ఉండిపోవడంతో ఖాదీబోర్డు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని వస్తున్నదని, చర్చల అనంతరం శ్రీ గురుమూర్తి విలేఖరులకు తెల్పారు

ప్రభుత్వ కార్యాలయాలలో ఖాదీ ప్రైవేటు సంస్థలలో ఖాదీ పనిచేసే ఉద్యోగులు అయినా వాయిదా పద్ధతిపై ఖాదీ కొనుగోలు చేయవచ్చు వసంతఋతువు 10 సమాన నెలవారీ వాయిదాలలో చెల్లించాలని ఆయన చెప్పారు.

ఈ సౌకర్యం వల్ల మధ్యతరగతి ప్రజలు వచ్చే దీపావళికి ఎక్కువ ఆర్థిక ఇబ్బంది లేకుండానే ఖాదీ వస్త్రాలకొనుగోలు చేయవచ్చు నిని. పైగా నిల్వలు తగ్గించుకోవడంలో బోర్డుకు ఇదివరకే అయిన బడగలదని మంత్రి అన్నారు.

ఈ వాయిదాల పద్ధతినిగూర్చి బోర్డు అధ్యక్షులు శ్రీ శ్రీరామమూర్తి రేపు లాంఛనప్రాయంగా ప్రకటిస్తారు.

ఖాదీ వస్త్రాల అమ్మకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 23

ఖాదీ పరిశ్రమల బోర్డు ఆధ్వర్యంలో ఖాదీ వస్త్రాల అమ్మకం నేడు ప్రారంభమైనది. ఈ సంవత్సరం ఖాదీ వస్త్రాల అమ్మకం ద్వారా 1 కోటి రూపాయలు వస్తాయని ఆశిస్తున్నారు.

"జాతీయతపై పొరపాటు అవగాహన"

సంక్షేమంపై ఉథాంట్ వివరణ

టోరంటో కెనడా అక్టోబర్ 23(పి పి)

"తప్పయినా ఒప్పయినా నా దేశం లేనిదే సరియైన చర్య" అనే భావన సంకుచిత జాతీయ తత్వం నేడు ప్రపంచ ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలకు మూల కారణమని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ అన్నారు.

మానవ జాతికి సంబంధించిన ఏ సమస్యను బలప్రయోగం ద్వారా పరిష్కరించరాదనీ అయన అన్నారు. అధికారంలో ఉన్నవారు ఎవరైనా జాతీయ పరిధులలో గౌరవప్రదమైన స్థాన సంతరించుకోదలచినట్లయితే శాంతి యోధులుగా పాల్గొనవలసినదే తప్ప యుద్ధాలలో విజేతలుగా ఈ స్థానాన్ని గడించజాలరని ఉథాంట్ అన్నారు.

టోరంటో విశ్వ విద్యాలయంలో విద్యార్థులను సంబోధిస్తూ ఇచ్చిన సందేశంలో ఉథాంట్ పై విధంగా అన్నారు

"గౌతమబుద్ధుడు రాసవలసినమా, శాంతి తత్వశాస్త్రం గురించి ప్రజలను ప్రశ్నించడం మానవజాతి నేడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శ్రేష్ఠమైన మార్గమని నా దృఢ విశ్వాసం"

వియత్నామ్ అనిగానీ పశ్చిమాసియా అనిగానీ. నిర్దిష్టంగా ఏ ఒక్క అంతర్జాతీయ సమస్యను అయన ప్రస్తావించలేదు

మానవజాతి నేడు ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలు "తప్పు అవగాహన, తప్పు వైఖరి" వల్ల నే ఉత్పన్నమైనవని మనకు తెలియకుండానే ఈ విధమైన తప్పు అవగాహనలు తప్పు వైఖరులు మనలోపాదుకొంటున్నాయనిఉథాంట్ అన్నారు.

తప్పుఖాతాలు ప్పయి నా దేశంగా కొన్న చర్యయే సరియైనదన్న సంకుచిత జాతీయతత్వం కూడా ఇటువంటి తప్పుడు అవగాహనలలో ఒకటనిఅయన అన్నారు.

అంతర్జాతీయ సంబంధాలలోద్వంద్వ నీతిని అవలంబించడానికి కారణం, వివిధ దేశాల మధ్య సంబంధాలలో సత్యసంధత రుజు ప్రవర్తన కొరవడడమేనని ఉథాంట్ అన్నారు.

పాకిస్తాన్ సైనికుల అరెస్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (పి టి ఐ)

పాకిస్తాన్ సైనికులు ఇద్దరు ఇండియా భూభాగంలోకి ప్రవేశించి అరెస్టు చేయబడినట్లు ఇక్కడి వర్గాలు తెలిపాయి. వీరిద్దరి వద్ద ఆయుధాలు లేవు. వీరిద్దరి వద్ద ఆయుధాలు లేవు. వీరిద్దరి వద్ద ఆయుధాలు లేవు.

బ్యాంకుల జాతీయం. భరణాలరద్దువలనాత్రమే ప్రధానం కావు

ఎ. ఐ. సి. సి ఆర్థిక కార్యక్రమంపై ఎస్.ఎన్. మిశ్రా ప్రభృతుల ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 23 (పి టి ఐ)

బ్యాంకుల జాతీయకరణ భరణాల రద్దు సమస్యలు అంత ప్రధానమైనవి కావని శ్రీ ఎస్. ఎన్. మిశ్రా మరి పదుగురు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రముఖ సభ్యులు నేడు ఒక ప్రకటన చేసారు.

ఆర్థిక వ్యవహారాలపై ఎ.ఐ.సి.సి ఆమోదించినదశమాత్ర కార్యక్రమంలో ఆ రెండు అంశాలకే ప్రాధాన్యతనిస్తూ మిగతా అంశాలను పక్కకు నెట్టివేస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బ్యాంకులను జాతీయం చేసినంత మాత్రాన సాంఘికాభ్యున్నతి పొందగలమని అభిప్రాయపడడం పొరపాటని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'దశమాత్ర కార్యక్రమం అమలుకు సవరణ పోరాటం' అనే శీర్షికతో జారీ చేసిన ఆ ప్రకటనపై శ్రీ ఎస్. ఎన్. మిశ్రాతో పాటు శ్రీమతి విజయలక్ష్మి పండిత్, శ్రీయుతులు ఎ. కె. సేన్ పి. వెంకటసుబ్బయ్య, పి. పార్థసారథి, బి. కె.పి. సిన్హా, మలసీదాస్ జాదవ్, శ్రీమతి శారదాముఖర్జి సంతకాలు చేసారు.

ఆ కార్యక్రమాన్ని నీళ్ళు కార్చడానికి కాలు యత్నిస్తున్నానడం పరిహారని ఆ ప్రకటనను విడుదలచేస్తూ శ్రీ మిశ్రా అన్నారు.

ప్రత్యేక హక్కులను ఒదలుకోవడానికి మాజీ సంస్థానాధీశులు కూడా సుముఖంగా ఉన్నట్టు కనిపిస్తున్నది కాబట్టి భరణాల సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి కర్మిలో చర్చలు జరపాలని వారు వాదించారు.

బ్యాంకుల పై సమాజ నియంత్రణ అవసరమనీ అయితే జాతీయకరణ వల్ల సత్ఫలితాలు సిద్ధగా చేకూరవనీ వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

నిమాజంపట్ల నిర్వర్తించవలసిన విధులను నిర్వర్తించని పరిశ్రమకునే నా ప్రభుత్వం స్వీకరించవచ్చని అభిప్రాయం లో సంశయం పనికి రాదనీ వారు మాటిం చారు.

1975-76వ సంవత్సరానికల్లా ప్రజలకు ప్రధానమైన సౌకర్యాలు కల్పించడమే ఆ కార్యక్రమం లక్ష్యం. కాబట్టి దాని అమలుకు అనువైన వాతావరణం కల్పించాలని వారు ప్రకటనలోసూచించారు.

అర్ధరాత్రి వరకు సాగిన మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 23

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈరోజు అర్ధరాత్రి వరకు సాగినది.

రాష్ట్ర మంత్రి వర్గం ఇలా అర్ధరాత్రి వరకు సమావేశం జరపడం ఇది మొదటిసారి

ముఖ్యమంత్రి త్వరలో విదేశాలకు వెళ్ళనున్నందున వివిధ వ్యవహారాలు పరిశీలనను పూర్తి చేయడానికి గాను అర్ధరాత్రి వరకు మంత్రి వర్గం సమావేశమైనది.

పురజనులారా!.....ఇదే

బాంబేబజార్

—సిల్క్ స్పెషలిస్ట్—

ఆబిడ్ సర్కిల్, నేషన్ రోడ్ హైదరాబాద్



జంటనగరాలలో ఒకే ఒక షాపు

ఎక్కడచూచినా సువిశాలమైన పదేశంలో మనోహరమైన, కన్నుల పండువైన వస్త్రాలు కన్పిస్తాయి

కొత్త ఫ్యాషన్సు, సరికొత్త స్టైల్స్

సిల్కులు • చీరెలు • బ్రోకెడ్స్ • లేసెస్ • డ్రెస్ మెటీరియల్స్ • నూలు వస్త్రాలు • సూటింగులు • షర్టింగులు • ఫర్నిషింగులు • ఉలెన్ మేజోళ్ళు • లేడీస్ హ్యాండ్ బ్యాగ్స్ • ప్రయాణములకు కావలసిన వస్తువులు • ధరించుటకు రెడీమేడ్ దుస్తులు • బహుమతులు కానుకలు. నావెల్టీస్ • షీట్స్ • స్ప్రెడ్స్ • టవల్స్ • తదితర వస్త్రాలు

30-10-1967 సోమవారం ప్రారంభం

(Allied)

పంచాంగం

మంగళవారం, అక్టోబర్ 24

వ్యక్తిశ్రీ చాంద్రమాన ప్లవనామ సంవత్సర ఆశ్వీయుజ కృష్ణ షష్ఠి రాత్రి (తెల్లవారుజామున) గం. 4 82 నిముషాలవరకు. తదుపరి సప్తమి అర్ధరాత్రి (తెల్లవారుజామున) గం. 5-55 నిముషాలవరకు తర్వాత పునర్వసు నక్షత్ర మధ్యాహ్నానికి గం. 1-08 నిముషముల వరకు

దినమంతయు సర్వసాధారణముగా ఉదయము కీకారంగసంబంధ విషయములకూ అశుభము. సాయంకాలములకూ ఉద్యోగ ప్రయత్నములకూ వ్యాపార సంబంధవిషయములకూ పారస్పత్య కీకారంగ సంబంధవిషయములకూ స్త్రీకార్య శుభప్రదమే కూడ శుభము కాదు.

మధ్యాహ్నపాయం సమయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకార్యప్రవేశకూ వ్యాపారపుకొనుగోళ్ళకూ గృహారంభములకూ భూమిపూజలకూ శుభము కాదు.

వ్యాపారరంగం- వెండిబంగారములు, వస్త్రము జనపనార, స్టాకులు, షేర్లు తక్షతగ్గును మామిడి మామిడిగింజలు యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

మంగళవారం, 24 అక్టోబర్ 67

వ్యయకర్తనానికి మార్గాంతరాలు లేవా?

ప్రభుత్వోద్యోగాలు కోల్పోయిన వారికి ఆనిషయం ముందే తెలుసు వారితో సంబంధాలుకల వారికి కూడా తెలుసు కాని అధికారికంగా ఈ విషయం నిజమైనదే అని ప్రకటించలేదు గనుక పత్రికలలో దాని గురించి వ్యాఖ్యలు చేయాలంటే కొంచెం ఇబ్బందిగా వే ఉండేది. ఆ కారణంగా సమాజంలో అధిక సంఖ్యాకులకు ఈ విషయాన్ని గురించి ఏమీ తెలియకుండా పోయింది. తెలిస్తే వారేదో చేస్తారనికాదు. కాని మన చుట్టూరా ఏమి జరుగుతున్నదో తెలిసిఉండటం ఒక విధంగా మంచిదికదా

రాష్ట్ర ప్రభుత్వోద్యోగంలో ఉన్న రెండువేల మంది జూనియర్ ఇంజనీర్లను రిట్రెంచి చేశారు. ఆ విషయాన్ని ఇప్పుడు ముఖ్యమంత్రిగారే స్వయంగా బహిరంగసభలో దాపరికంలేకండా చెప్పారు. గనుక ఇక వ్యాఖ్యానించడానికి సంకోచించవలసిన పనిలేదు.

రెండువేల మంది జూనియర్ ఇంజనీరను ప్రభుత్వోద్యోగంలో నుండి తొలగించడముంటే చాలా తీవ్రమైన విషయం. వారు యువకులు, శక్తివంతులు సాంకేతిక విద్యనభ్యసించడానికి ఎంతో ధనవ్యయం చేశారు ప్రభుత్వం కూడా వారికి శిక్షణ నివ్వడానికి ఎంతో డబ్బు కర్చు చేసినది పైగా అదంతా ప్రజల డబ్బు

ముఖ్యమంత్రిగారు స్వయంగా అన్నట్టు ఈ విధంగా ఎంతో ప్రజాధనం వ్యర్థమైపోయింది వారిని ఇప్పుడు ఉద్యోగాలలో నుండి తొలగించడం ముఖ్యమంత్రిగారికి కూడా ఆనందంగా లేదు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ దురదృష్టకరమైన నిర్ణయాన్ని తీసుకోకతప్పలేదు.

రెండువేల మంది జూనియర్ ఇంజనీర్లను ఒకే రోజున ఉద్యోగాలలో నుండి తొలగించలేదు జట్లుజట్లుగా వారిని బయటకు పంపించారు. ఇంకా కొందరిని పంపించనున్నారు

పర్యవసమృద్ధిని సాధించడానికంటూ 17 సంవత్సరాలపాటు ప్రణాళికా పథకాలు అమలుజరిపిన తర్వాత ఈ పరిస్థితి ఏర్పడటం హర్షించదగిన విషయంకాదు ఉద్యోగాలు కోల్పోయిన ఇంజనీర్లకు ప్రైవేట్ సంస్థలలోనో ప్రభుత్వరంగంలోని సంస్థలలోనో, కాలక్రమేణా పునరావాసం కల్పించవచ్చు కాని అది త్వరగా జరిగే పనికాదు. ఉద్యోగాల కోసం వారంతా మళ్ళీ అన్వేషణ జరపవలసివస్తుంది అయితే ఈ సారి జరిపే అన్వేషణ చాలా బాధతో కూడుకుని ఉంటుంది పరిస్థితి ప్రతి చోటా ఈ విధంగానే ఉన్నది. ఇంజనీరు ప్రవాహానికి ఎదురీదవలసివస్తున్నది

ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఈ వ్యవహారమంతటి పైన కొంచెం లోతుగా పరిశీలన జరపడం అవసరం. ఇంజనీర్లకు ఉద్యోగావకాశాలు లేనప్పుడు ఇన్ని ఇంజనీరింగ్ కాలేజీలు ఎందుకు తెరచారు? ఇంతమంది పట్టభద్రులను ఎందుకు దేశం మీదకు పంపుతున్నారు? ఉద్యోగావకాశాల గురించి కాని ఎందరు ఉద్యోగులు అవసరమనే విషయాన్ని గురించి కాని సశాస్త్రీయమైన సర్వే ఏదీ జరపలేదు రాజకీయ ఒత్తిడులకు లొంగి కాలేజీలు ప్రారంభిస్తారు తుదకు అంతా అస్తవ్యస్తంగా తయారవుతుంది.

స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశంలో ఇంజనీరింగ్, వైద్య శాస్త్రాల్లో కోసం జనంపిచ్చిగా ప్రాకులాడటం ప్రారంభమైనది ఆ రెండూ సమాజంలో ఒక అంతస్తుకు చిహ్నంగా తయారైనాయి ఆ పట్టాలున్న వారునికి వరకట్నం కూడా అధికంగా లభించడం ప్రారంభమైనది. వేరే డిగ్రీలుకల వారికి అంత గిరాకీలేదు.

ఆకారణంచేత విద్యార్థికి ఇష్టముఉన్నా లేకున్నా తలిదండ్రుల ఒత్తిడివల్ల ఆయన ఇంజనీరింగో వైద్యమో చదువకతప్పడంలేదు.

మన పాలకులు కూడా విలుచిక్కినప్పుడలా మనకు ఇంకా ఎందరో శాస్త్రజ్ఞులు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని ఉద్ఘాటిస్తూ ఉంటారు ఎంతమంది అవసరమో ఎన్నడూ లెక్కవేసుకోరు శాస్త్రజ్ఞులు,ఇంజనీర్లు డాక్టర్లు విదేశాలకువెళ్లి స్థిరపడిపోతున్నారని గోలపెడతారు. వారికి దేశభక్తిని బోధిస్తారు. కాని నిజానికి దేశంలో ఉన్న వారికి సరిపోయే ఉద్యోగాలైనా లేవు.

ఆదే సభలో ముఖ్యమంత్రిగారు మరో విషయం చెప్పారు. విద్యాశాఖకు ఇచ్చే గ్రాంటులో పదిశాతం కోత పెట్టినందున 18 వేల మంది ప్రాథమికోపాధ్యాయులను తొలగించవలసివస్తుందని మన సోషలిస్టు పద్ధతి సామాజిక వ్యవస్థలో బొత్తిగా చిక్కిపోయిన వ్యక్తి ప్రాథమికోపాధ్యాయుడు సంవాయతీ రాజ్య వ్యవస్థలో ఆయనకు సమయానికి జీతం కూడా దొరకడంలేదు ఇప్పుడు ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడినది.

పదిశాతం వ్యయకర్తనానికి ప్రాథమికోపాధ్యాయులను రిట్రెంచ్ చేయడానికి బదులు వేరే మార్గాలు లేవా?

కాంగ్రెస్ అధ్యక్షపదవిపై పార్టీలో విభేదాలు

జబ్బల్‌పూరులో వచ్చే కొద్దిరోజుల్లో అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశం జరుగనున్నది. కాంగ్రెస్ సంస్థ భవితవ్యం దృష్ట్యా యీ సమావేశం చర్చలకు నిర్ణయాలకు రాజకీయ పరిశీలకులు చాలా ప్రాముఖ్యత ఉంటుందని భావిస్తున్నారు

ఇలా భావించడానికి కారణాలు లేకపోలేదు. ఈ కారణాలలో మొదటిది కాంగ్రెసు అధ్యక్షునికి విశ్వాసం దించింది. ప్రస్తుత అధ్యక్షులైన కామరాజ్‌గారు మళ్ళీ యీ పదవికాంక్షత నలంకరిస్తారా, లేదా అనే యీ సందర్భంలోనే నిశ్చయం కావచ్చును కామరాజ్‌గారు వరుసగా ఎన్నిక కావాలంటే బెంగుళూరు అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశాన్ని అనుసరించి కాంగ్రెసు కార్యవర్గం ఆందుకు సమ్మతిస్తూ నిర్ణయించవలసి ఉంటుంది.

కాంగ్రెసులోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్యవర్గం యీ విషయమై సమగ్రంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావచ్చును. ఇప్పటి పోరడనిబట్టి చూస్తే కామరాజ్‌గారు యీ తరుణంలో కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని వదలకూడదని కొందరు ఎంత గట్టిగా వాదిస్తున్నారో. మరికొందరు అందుకు వ్యతిరేకంగా అంతగట్టిగానూ వాదిస్తున్నారు. రెండవవర్గానికి చెందిన వారు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని నిలుస్థింపచేశారని వేరే చెప్పవక్కరలేదు. ప్రధానమంత్రి దేశాయకులాలిగా తమ వాదనలను నిరాటంకంగా నిర్వర్తించాలంటే, కాంగ్రెసు సంస్థలలం పంపూర్ణంగా ఆమెకు ఉండాలికనుక ఆమె కనుకూలంగాఉండే వారే కాంగ్రెసు అధ్యక్ష స్థానంలో ఉండాలని వీరిభావన. యీసందర్భంలో వినవస్తున్న పేర్లు మాజీ కాంగ్రెసు అధ్యక్షులు యిటీవల కాంగ్రెసు నుండి వైదొలగి కాంగ్రెసు పార్టీ పేరుతో ఒక పార్టీ నెలకొల్పిన నిజలింగప్ప, జగజీవన్ రాంగారు తమ ప్రస్తుత పదవులను వదలి, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు అధ్యక్షస్థానం అలంకరించాలనికూడా ఒక ప్రతిపాదన ఉంది. బహుశా సంజీవరెడ్డిగారికి మళ్ళీ కాంగ్రెసు రాజకీయాలలోకి ఇప్పుడిప్పుడే ప్రవేశించాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. ఈ విషయాన్ని ఆయన హైదరాబాదు పర్యటనలో విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టపరిచారు కూడా.

ఎన్నికలు జరిగిన తరువాత కాంగ్రెసు పట్ల దిగజారుతున్న ప్రజాభిమానం గమనించి కాంగ్రెసు సంస్థను ఆకర్షణీయంగా చేసే ఉద్దేశంతో కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెసుకు ఒక దశ మాత్ర కార్యక్రమాన్ని రూపొందించారు. యీ కార్యక్రమం కూడా అమలుపరుస్తూ కాంగ్రెసు సంస్థను ఆకర్షణీయంగా చేసే ఉద్దేశంతో కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెసుకు ఒక దశ మాత్ర కార్యక్రమాన్ని రూపొందించారు. యీ కార్యక్రమం కూడా అమలుపరుస్తూ కాంగ్రెసు సంస్థను ఆకర్షణీయంగా చేసే ఉద్దేశంతో కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెసుకు ఒక దశ మాత్ర కార్యక్రమాన్ని రూపొందించారు. యీ కార్యక్రమం కూడా అమలు

"ఇన్ ఫో" ప్రత్యేక విలేఖరి

బ్బారు సమావేశ లో చర్చకు రానున్నది ఇదులో ముఖ్యమైనది బ్యాంకుల జాతీయకరణ గూర్చి ఈ విషయంలో ప్రభుత్వం ఇంతవరకు ఏ నిర్ణయానికీ రాలేక పోయింది ఆర్థికా మాత్యుడైన మొరార్జీ దేశాయి ఇందుకు వ్యతిరేకి కాని కాంగ్రెసు కనుక నిర్ణయించినట్లయితే ఆ విధానాన్ని అమలు చేస్తానని ఆయన ప్రకటించారు. ఈ సమస్య కొత్తదికాదు. శ్రీ నెహ్రూ జీవంగా ఉన్నప్పుడు కూడా భువనేశ్వరులోనూ, తరువాత అయపూర్ లోనూ జరిగిన కాంగ్రెసు సభల్లో బ్యాంకులను జాతీయం చేయాలని తీర్మానించారు. కాని అప్పటి ఆర్థిక మంత్రి అందుకు వ్యతిరేకంగా ఉండడంవల్లనైతేనేమి, మరేకారణంగానైతేనేమి, ఇంతవరకూ ఎలాంటిచర్య యీ విషయమై తీసుకోన లేదు.

కాంగ్రెసు పార్టీలో యువకులైన వారు ఫార్టీ, కార్యదర్శి చంద్రశేఖర్ వీరెవరూ కాక అనుభవజ్ఞులూ, సమర్థులూ అని పేరుగాంచిన నీలంసంజీవరెడ్డిగారో, జగజీవన్ రాంగారో తమ ప్రస్తుత పదవులను వదలి, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు అధ్యక్షస్థానం అలంకరించాలనికూడా ఒక ప్రతిపాదన ఉంది. బహుశా సంజీవరెడ్డిగారికి మళ్ళీ కాంగ్రెసు రాజకీయాలలోకి ఇప్పుడిప్పుడే ప్రవేశించాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. ఈ విషయాన్ని ఆయన హైదరాబాదు పర్యటనలో విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టపరిచారు కూడా.

ఎన్నికలు జరిగిన తరువాత కాంగ్రెసు పట్ల దిగజారుతున్న ప్రజాభిమానం గమనించి కాంగ్రెసు సంస్థను ఆకర్షణీయంగా చేసే ఉద్దేశంతో కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెసుకు ఒక దశ మాత్ర కార్యక్రమాన్ని రూపొందించారు. యీ కార్యక్రమం కూడా అమలు

పరచడానిక

అనంతపూర్ జిల్లాలో కరువు పరిస్థితి

సహాయక చర్యలు గైకొనడానికి నిధుల కొరత

అనంతపూర్, అక్టోబర్ 23 (పి.టి.ఐ)

కళ్యాదుర్గ్, మడకశిర, ఉరవకొండ ప్రాంతాలలోనూ, హిందుపూర్ సమీప ప్రాంతాలలోనూ కరువు పరిస్థితి నెలలో కొన్నట్లు అనంతపూర్ కలెక్టర్ శ్రీ ఆరోరా చెప్పారు.

చేటివరకూ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంవల్ల తాత్కాలిక సహాయక చర్యలు ప్రారంభించలేక పోయానని ఆయన చెప్పారు.

పంచాయతీ సమితులుకూడా నిధులులేక రోడ్డునిర్మాణం,మరమ్మతుకార్యక్రమాలను చేపట్టలేకపోయాయి. ఆహార కార్పొరేషన్‌కు చెందిన గుంతకల్ కేంద్రం నుండి ప్రతివారం బియ్యం సరఫరా అవుతున్నాయి. కార్డులు ఉన్న వారికి వాటిని సరఫరాచేస్తున్నామని కలెక్టర్ చెప్పారు.

రెడ్డివల్లివద్ద వహకార రంగంలో ఒక పాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయ సంకల్పించినట్లు, ధర్మవరంవద్ద త్వరలో కోళ్ళ పరిశ్రమను ఏర్పాటు చేయనున్న ఆయన తెలిపారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధికి హిందీ అడ్డు కాదు

గంగాశరణ్‌సిన్హా వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 22

హిందీ రాష్ట్ర భాష అయినప్పటికి అది ప్రాంతీయ భాషల స్థానాన్ని ఆక్రమించలేదని, మహాత్మాగాంధీ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచే వారని పార్లమెంటు సభ్యులు శ్రీగంగాశరణ్ సిన్హా అన్నారు.

మహత్మునిబోధనలతోజరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి యోగ్యతా పత్రాల వితరణ సభలో ప్రసంగిస్తూ శ్రీ సిన్హా యీ విధంగా అన్నారు. ప్రాంతీయ భాషల అభివృద్ధికి హిందీ అడ్డు రాకోదని శ్రీ సిన్హా అన్నారు. దేశంలో ఐకమత్యాన్ని కలిగించడానికి రాష్ట్రీయ భాషాభివృద్ధి అవసరమని ఆయన అన్నారు. స్వామి రామానందతీర్థ, శ్రీ రాధాకృష్ణశాస్త్రి, శ్రీ రాధాకృష్ణమూర్తి, శ్రీ వి. వి. రామబాబారికూడా ప్రసంగించారు.

బీడీకార్మికుల జీతాల సమస్యపై కార్మిక మంత్రుల పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (యు ఎన్ ఐ)

బీడీకార్మికుల కనీసవేతనాల నిర్ణయం గురించి చర్చలు జరిపేటందుకు మహారాష్ట్ర, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్, మద్రాస్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, రాష్ట్రాల కార్మిక మంత్రులు డిసెంబర్ మాసంలో ఢిల్లీలో సమావేశమవుతారు.

సునళినిరాజమ్ చితాభస్మం సంగంలో నిమజ్జనం

హైదరాబాద్, అక్టోబరు 22

శ్రీమతి పరోజినీ నాయుడు సహోదరి శ్రీమతి మనళిని రాజమ్ చితాభస్మాన్ని ఆమె సహోదరుడు శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ నేడు ఇక్కడకు సమీపంలోవున్న సంగంలోకలిపారు. శ్రీమతి మనళిని రాజమ్ సెప్టెంబరు 14వ తేదీన లోస్టన్‌లో చనిపోయారు. గత 15 సంవత్సరాల నుండి సహధర్మచారినితోపాటు ఆమె లోస్టన్‌లో ఉంటున్నారు.

ఇద్దరు కానిస్టేబుల్స్‌కు రాష్ట్రపతి పతకాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 22

ప్రళంపనీయమైన ధైర్యసాహసాలను ప్రదర్శించినందుకూ, విధి నిర్వహణలో అచంచలమైన దీక్షకనబరచినందుకూగాను మద్రాసు పోలీస్ దళానికి చెందిన కాన్స్టేబుళ్ళిద్దరు, శ్రీ ముత్తుకుమారు రాజరత్నం, శ్రీ రామయ్య విజయరాఘవులకు రాష్ట్రపతి, పోలీస్ పతకాలను ప్రదానంచేశారు.

ఒకానొక హత్యకేసులో సంబంధంగల కటిక నేరస్థుడొకడు, మదురై జిల్లాలోనిఒక అడవిలో దాక్కుని ఉన్నట్లు సమాచారం అంది, 1966అక్టోబర్ 11వ తేదీన పోలీసు బలగం కొంత అక్కడకు వెళ్ళింది. ఉదయం 6-00 గంటల వేళ. అడవికుండా, ఒకరి వెనుకగా ఒకరు ఈపోలీసులు నడిచి పోతూండగా, ఆ దుండగీడు, వారిపై తుపాకి పేల్చాడు. అందరికంటె ముందున్న కాన్స్టేబుల్ ముత్తు కుమారు రాజరత్నానికి గుండెకు దెబ్బ తగిలింది ఆ హంతకుడు మళ్ళీ తుపాకీ పేల్చాడుకాని గురి తప్పింది. రాజరత్నానికి సరిగా వెనకగా ఉన్న కాన్స్టేబుల్ రామయ్య విజయరామన్, తుపాకి పేల్చి, ఆ దుండగీడును భుజంమీద గాయపరిచాడు. నేరస్థుడు తన తుపాకీలో మళ్ళీ తూటాను కూలేందుకు ప్రయత్నించాడు కాని, అప్పటికే తీవ్రంగా గాయ పడినప్పటికీ తెక్కచేయని కాన్స్టేబుల్ రాజరత్నం ముందుకుర్కికి తుపాకితో పేల్చి అతనిని చంపివేశాడు.

జనసంఘ మంత్రిని అరెస్టుచేయాలని విజ్ఞప్తి

బీహార్‌లో మతకలహాల పట్ల అతివాదుల ఆందోళన

పాట్నా అక్టోబర్ 22 (పి.టి.ఐ)

జనసంఘాన్ని, ఆర్.యస్.యస్ ను వెంటనే నిషేధించాలనీ రాష్ట్రంలో మతకలహాలు రేకెత్తించడంలో తోడ్పడిన ఒక జనసంఘం మంత్రిని అరెస్టు చేయాలనీ, అతివాద కమ్యూనిస్టు పార్టీ ఉత్తరప్రదేశ్ శాఖ విజ్ఞప్తి చేసినది.

రాష్ట్రంలో మతకలహాల విజృంభణ శాంతి భద్రతల క్షీణస్థితిపై రాష్ట్ర కమిటి సెక్రటేరియట్ ఆమోదించిన తీర్మానంలో పై విధంగా విజ్ఞప్తిచేసారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న మిశ్రమ మంత్రివర్గం నుండి జనసంఘ మంత్రులను బహిష్కరించడానికి సిట్టు దలతో యత్నించాలని మితవాద కమ్యూనిస్టుపార్టీకి సూచించారు.

నిబంధనలు కఠినంగా అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ అక్టోబర్ 22

కంపెనీ వాటాల బదిలీ, నమోదు వాటిని బదిలి చేస్తూ వ్రాసుకున్నపత్రాల సమర్పణ, వీటికి సంబంధించిన కంపెనీల చట్టంలోనినిబంధనలనుఇకనుంచినిట్టిగా అమలు పరుస్తారు. కంపెనీల చట్టంలో 108వ పరిచ్ఛేధంలో పేర్కొన్న లాంఛనాలన్నిటినీ నిర్ణీతకాలంలో పూర్తి చేయవలసివున్నది.

నిజంగా కష్టాలకు లోనౌతున్న సందర్భాలలోనే వాటాల బదలికి సంబంధించిన పత్రాలను పంపటంలో జాప్యానికి తగిన కారణాలు వున్నసందర్భాలలోనే ఇకముందు కాల పరిమితిని పెంచటానికి సమ్మతిస్తారు.

ప్రభుత్వ పరిగణన పొందిన పేర్కొన్న సలహాలను సకాలంలో తీసుకుని, న్యాయశాస్త్ర నిబంధనలలో సూచించినరీతిగా చర్యలు తీసుకోమని ప్రజలకు హెచ్చరిక చేశారు.

నర్సంపేటలో శాస్త్రి స్మారక ఆటల పోటీలు

నర్సంపేట, అక్టోబర్ 21

శాసన సభ్యుడు శ్రీ కె. సుదర్శన రెడ్డి గత బుధవారంనాడు ఇక్కడ ఆటల మైదానంలో లాల్ బహాదుర్ శాస్త్రి స్మారక ఆటల పోటీలకు ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు పోటీల నిర్వాహక సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. కొండలరావు అధ్యక్షత వహించారు. నర్సంపేట పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ గంటా ప్రతాపరెడ్డి ఈ సభలో ప్రసంగించారు.

మద్రాసులో సాయిబాబా మహాసమాధి ఉత్సవం

మద్రాసు, అక్టోబర్ 21

మద్రాసు మైనాయనగర్‌లోని సాయి నిలయంలో ఇటీవల సాయిబాబా మహా సమాధి దినోత్సవం వైభవంగా జరిగినది.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ అధ్యక్షతవహించారు.

సాయిబాబా భక్త సమాజం అధ్యక్షుడు కత్తె వెంకటస్వామి నాయుడు స్వాగతం చెప్పారు!

ఆ తరువాత స్వామి కేశవయ్యజీ సందేశం ఇచ్చారు.

సాయిబాబా బోధలు, జీవితంగురించి శ్రీ టి. పురుషోత్తం, శ్రీ ఏ. చిదంబరం, శ్రీ యన్. వేణుగోపాల నాయకర్ శాసన మండలి సభ్యుడు శ్రీ యస్. డి. సుందరం వివరించారు.

సనత్ నగర్‌లోని పరిశ్రమలకు సర్వీసింగ్ కేంద్రం

కేంద్ర మంత్రి రఘునాథరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 22

సనత్‌నగర్ వద్ద త్వరలోనే 1.80 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక పనిముట్ల శాలను నెలకొల్పనున్నారు ఈ శాల ఏర్పాటుకు ఐక్యరాజ్యసమితికి చెందిన అభివృద్ధి సంస్థ సహాయం చేస్తున్నది.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి కంపెనీ వ్యవహారాల శాఖలో మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడు ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు

ఈ ప్రాంతంలోని అన్ని రకాల పరిశ్రమల అవసరాలను ఈ పనిముట్లశాల తీరుస్తుందని ఆయన చెప్పారు.

గుత్త వ్యాపార ధోరణులకు సంబంధించిన బిల్లును సంయుక్త సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపడం అవసరం కనుకనే దానిని వచ్చేపార్లమెంటుసమావేశంలో ఆమోదించడం సాధ్యం కాకపోవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో కొత్తగా 3లిమిటెడ్ కంపెనీల స్థాపన

హైదరాబాద్, అక్టోబర్ 22

ఈసంవత్సరం సెప్టెంబరు మాసంలో రాష్ట్రంలో మొత్తం రూ. 21,50,000ల అనుమతించిన మూలధనంతో మూడు ప్రయివేటు కంపెనీలు నమోదు అయ్యాయి. ఈ నెలలోనే ఒక ప్రయివేటు కంపెనీ మూసివేయబడింది. మరో ప్రయివేటు కంపెనీ రద్దు అయింది. ఈ నెలలో శాసన సంబంధమైన పత్రాలు అందచేయనందుకు గాను ఒక కంపెనీపైనా, ఆ కంపెనీ అధికారులపైనా రెండు అభియోగాలు తీసుకొనినారవడం జరిగింది. ఈసమీక్షా మాసంలో అయిదు కంపెనీలపైనా వాటి అధికారులపైనా వచ్చిన ఏడు కేసుల విషయమై న్యాయస్థానంలో విచారణజరిపి తీర్పుచెప్పారు. ఈ కేసులకు సంబంధించిన మొత్తం రూ. 3,1000 లు జుల్మానావిధించారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని రాజగోపాల్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22

పాఠశాలల అభివృద్ధికై ఒక పథకాన్ని ప్రారంభించాలని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎం.వి. రాజగోపాల్ అన్నారు.

విద్యారణ్య పాఠశాల సంరక్షకులు అధ్యాపకుల సంఘం ప్రథమ సమావేశంలో మాట్లాడుతూ విద్యాభివృద్ధికై కృషి చేయవలసిన బాధ్యత సంఘంపై ఉన్నదని శ్రీ రాజగోపాల్ అన్నారు.

ప్రైవేటు పాఠశాలలను గూర్చి ప్రస్తావిస్తూ మంచి పాఠశాలలు చాలా ఉన్నాయనీ అయితే అలోకికులు తయారు చేస్తున్నాయని వాటిపై విమర్శిస్తున్నదని శ్రీరాజగోపాల్ అన్నారు మంచి పాఠశాలలస్థాయిదిగజార్చడానికి ప్రయత్నించడం కన్నా మంచి పాఠశాలలస్థాయికిమిగతా పాఠశాలలసుతికుకు వెళ్ళడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు. శ్రీ కుర్విల్లా జాకబ్‌కూడా సమావేశంలోమాట్లాడారు. కార్యదర్శి శ్రీమతి లలితాగిర్ సంఘం లక్ష్యాలను వివరించారు. శ్రీమతి రామేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

రాజస్థాన్‌లో నలుగురు పార్లమెంటరీ సెక్రటరీల ప్రమాణ స్వీకారం

జైపూర్, అక్టోబర్ 22 (పి. టి. ఐ)

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడు నలుగురు పార్లమెంటరీ కార్యదర్శులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. మరొక పార్లమెంటరీ కార్యదర్శి తరువాత ప్రమాణ స్వీకారం చేస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజస్థాన్‌లో పార్లమెంటరీ కార్యదర్శులు గాక 14 మంది కేబినెట్ హోదాగల మంత్రులు ఐదుగురు స్టేట్ మంత్రులు, 12 మంది ఉప మంత్రులు ఉన్నారు.

8వ తరగతి పరీక్షకు దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబర్ 23

1968 ఏప్రిల్‌లో జరుగబోయే 8వ తరగతి పబ్లిక్ పరీక్షకు ప్రైవేటు అభ్యర్థులుగా హాజరుకాదలచినవారు తమ దరఖాస్తులను 1967 నవంబర్ 30వ తేదీలోగా చేరునట్లు పంపుకోవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనరు పత్రికా ప్రకటనద్వారా తెలుపుతున్నారు.

పరీక్ష రుసుము జరిమానా లేకుండా చెల్లించడానికి 1967 నవంబర్ 16వ తేదీ తుది గడువు ఒక రూపాయి జరిమానాతోసహా రుసుము చెల్లించడానికి నవంబర్ 23వ తేదీవరకు గడువు ఉన్నదని ఆ ప్రకటనలో తెలుపుతున్నారు.

అనంతపురం ఫిలిం జర్నలిస్టులసంఘ నూతన కార్యవర్గం

అనంతపురం, అక్టోబర్ 23

అనంతపురం ఫిలిం జర్నలిస్టులు విజయదశమినాడు కమలానగర్‌లోని తమ కార్యాలయంలో సమావేశమై 1967-68 సంవత్సరమునకు దిగువ పేర్కొన్నవారిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

గౌరవాధ్యక్షుడు: శ్రీ దేవళ్ళ సత్యనారాయణ, అధ్యక్షుడు: శ్రీ పూజారి నారాయణ, కార్యదర్శి: శ్రీ కొట్టపల్లి కృష్ణమూర్తి, కోశాధికారి: శ్రీ డి. ఆర్. ఎస్ బాబు, కార్యవర్గసభ్యులు: శ్రీయుతులు నరిసేపల్లి లక్ష్మీనారాయణ, కంచి శేషగిరి, యం. విజయశంకర్రావు, కె. వి. స్వామి, డి. విజయాకృష్ణమూర్తి, జి. జాగర్లమూడి, మోహనగుండం శ్రీనివాసులు, ఎ. డి. గౌరీశంకర్, యం. ఆర్. జాగర్లకర్, కె. గోవిందరెడ్డి.

ప్రముఖ చలనచిత్ర దర్శకుడు శ్రీ చిత్తజల్లు పుల్లయ్యమృతికి సంతాపం ప్రకటిస్తూ ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరుతూ సమావేశంలో ఒకతీర్మానం ఆమోదించారు.

మళయాళమనోరమ పత్రిక వ్యాన్‌పై దుండగుల దాడి

కన్నూర్, అక్టోబర్ 22 (పి టి ఐ)

కేరళలోని ప్రముఖ దిన పత్రిక మళయాళమ నోరమ ప్రతులనుతీసుకు వెళ్లుతున్నవ్యాన్‌ను ఇక్కడికిసమీపంలో వేటి తెల్లవారుజామున దుండగులు తగుల పెట్టారు.

కట్టలు కట్టల ప్రతులన్నీ దగ్ధంకాగా ఆకారానికి మాత్రం వ్యాను మిగిలింది.

అదృష్టవశాత్తు ఆ సమయానికి ఒక లారీ అటువైపుగా రావడం వల్ల ఆ వ్యానులోని డ్రయివరు మరొకరుదౌర్జన్యానికి గురి కాకుండా తప్పించుకోగలిగారు.

ఉత్తర మలబార్‌కు ఆవ్యానులో పేపర్లు తీసుకువెళ్తున్నారు.

సుమారు 25 మంది దుండగులు పున్నోల్ వద్ద దారికాచి ఆ వ్యానును ఆపారు. కత్తులుచూపి డ్రయివరుమా మరొకరిని ఆ వ్యానునుండి బయటకు లాగారు. వారిచేతులను మెలితిప్పారనీ ఆంధ్రదేశాన్ని సందర్శించిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె. చంద్రశేఖరన్ తెలిపారు.

వారిని బయటకులాగానే పెట్రోలు పోసి వ్యానుకు నిప్పుఅంటించారు. అంతలోనే ఒక లారీ రావడంతో ఆ దుండగులు పారిపోయారు. వ్యాను డ్రయివరు అదేలారీలో తెల్లవెళ్ళి పోలీసులకు తెలిపారు.

VISIT
hakoba
INVOGUE
EXHIBITION
AT ANDHRA SARASWATHA PARISHAT, TILAK ROAD, HYDERABAD.
DURATION: 22nd October to 30th October '67
TIME: 9-30 a.m. to 12 noon, 3 p.m. to 9 p.m.
ADMISSION FREE
The Hakoba-In-Vogue Exhibition features a wide range of fabrics and designs in Hakoba machine embroideries and Laces. Stitched outfits like dresses, suits, Khameezes, nightwear, children's outfits and sarees are the fashion setters of today.
Sponsored by:
FANCY CORPORATION LTD., BOMBAY.
Principal Dealers:
SIND CLOTH STORES
1102, Pathergatti, Hyderabad—Phone: 43335



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.
లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది
(హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఇండస్ట్రియల్ ఫినిష్‌లు—కొత్త నాణ్యమైన పెయింట్లు—ఖండేల్‌వాల్ వారిచే మీ అవసరములకు తగినట్లు చేయబడతాయి
ఖండేల్‌వాల్ కంపెనీ ఒక ఆధునికమైన పెయింట్ల కార్ఖానాను కామ్‌టీ వద్ద స్థాపించింది. దీనినుండి మీ అవసరములు అన్నిటికీ తగిన ఇండస్ట్రియల్ ఫినిష్‌లు లభించడమే కాకుండా ఖండేల్‌వాల్ కంపెనీ యొక్క విశిష్టమైన వ్యక్తిగతమైన, త్వరితమైన సేవకూడ లభిస్తుంది.
ఈ ఫినిష్‌లు మీ కార్ఖానాయొక్క ప్రత్యేకమైన అవసరములకు సరిగా తగినట్లు తయారుచేయబడతాయి. మీకు ఏ రంగులో, ఎటువంటి నాణ్యతలో ఎంత పరిమాణములో కావాలన్నా, అవి మీరు కోరిన విధముగా వెంటనే అందచేయబడతాయి.
మీ ప్రతి ఆర్డరును మేము ఎంతో జాగ్రత్తగా అమలుజరుపుతాము.
ఖండేల్‌వాల్ పెయింట్స్
కామ్‌టీ (మహారాష్ట్ర స్టేట్)
టెలిఫోన్ : 20
రంగును గురించి ఆలోచించండి — ఖండేల్‌వాల్‌ను గురించి ఆలోచించండి

ప్రాచీన కాలంనుండి భారత,సింహళంమధ్య సాంస్కృతికసంబంధాలు

ఢిల్లీలో రాష్ట్రపతి స్వాగతానికి సమాధానమిస్తూ గోపల్లవ అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (పి.టి.ఐ) సింహళం గవర్నర్ జనరల్ శ్రీ విలియం గోపల్లవ బొంబాయి నుండి నేటి ఉదయం ఇక్కడికు చేరినపుడు అయనకు ఘనస్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ శ్రీ గోపల్లవ దంపతులకు విమానాశ్రయంలో స్వాగతం చెబుతూ భారతదేశం, సింహళం మధ్య ప్రాచీనకాలం నుండి ఉన్న బహుముఖమైన పన్నిపాత సంబంధాలను పేర్కొన్నారు. శ్రీ గోపల్లవ భారతదేశ పందర్శన పతితగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దృఢతరమై, పరస్పర, అవగాహన పెంపొంద గలదని రాష్ట్రపతి తమ దృఢ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

తమకు చెప్పిన స్వాగతానికి శ్రీ గోపల్లవ సమాధానమిస్తూ, మతం, సంస్కృతి, ఆర్థిక విషయాలకు సంబంధించి భారతదేశం, సింహళం మధ్య అనాదిగాఉన్న సంబంధాలను ప్రత్యేకించి పేర్కొన వలసిన అవసరం లేదని అన్నారు.

మనఇరుదేశాలు ఒకదానికొకటి సమీపంలో ఉండడమే కాక పైన పేర్కొన్న సంబంధాలవల్ల భారతదేశ ప్రజా జీవనంతో మా ప్రజలకు సన్నిహిత పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంద్వారా మా దేశ సంస్కృతి భారతత్వం మనంపన్న మెవాయి అని గవర్నర్ జనరల్ తమ ప్రసంగంలో చెప్పారు.

భారత వైమానిక దళానికి చెందిన "పుష్పక" విమానం ఇక్కడి విమానాశ్రయంలో దిగి, అందులోనుండి శ్రీ గోపల్లవ కెలుపలికి వస్తుండగా, ఆ యన పట్ల గౌరవ సూచకంగా 21 శతఘ్నులను పేల్చారు.

సింహళం గవర్నర్ జనరల్ కు స్వాగతం చెప్పడానికి రాష్ట్రపతిభవన్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కేంద్ర మంత్రులు, దౌత్య ప్రతినిధులు భారత ప్రభుత్వ సీనియర్ అధికారులు పెక్కుమంది విమానాశ్రయానికి వచ్చారు.

మాన్ని భారత, సింహళ పతాకాలతో అలంకరించారు ఢిల్లీ మేయరు అతిథికి పూలమాల వేసి గోపల్లవ సత్కరించారు. పుష్పగుచ్ఛం బహూకరించారు. త్రివిధ బలాల ప్రతినిధులు శ్రీ గోపల్లవకు సైనిక వందనం సమర్పించారు.

విమానాశ్రయంలో స్వాగత పత్రాలు పూర్తయిన తర్వాత శ్రీ, గోపల్లవ దంపతులు రాష్ట్రపతితో కలసి కారులో రాష్ట్రపతి భవన్‌కు బయల్దేరారు

శ్రీ గోపల్లవ ఢిల్లీలో మూడు రోజులు ఉంటారు.

బొంబాయిలో వీడ్కోలు

బొంబాయి-సింహళం గవర్నర్ జనరల్ శ్రీ విలియం గోపల్లవ రెండు రోజులు బొంబాయి సందర్శన అనంతరం నేటి ఉదయం ఇక్కడ నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బైలుదేరారు

గత శనివారంనాడు ఇక్కడకు వచ్చిన గోపల్లవ భారత దేశంలో 13 రోజులు అధికార పర్యటన జరుపుతున్నారు.

మహారాష్ట్రగవర్నర్ డాక్టర్ పి.వి. చెరియన్ శ్రీమతి కారా చెరియన్ రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రి శ్రీ ఎస్. వర్తక్, దౌత్య కార్యలయాల ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులు విమానాశ్రయంలో శ్రీ గోపల్లవ దంపతులకు వీడ్కోలు చెప్పారు.

జగిత్యాల వైస్ చైర్మన్ ఎన్నిక

జగిత్యాల, అక్టోబర్ 23

శ్రీ ఆర్. ప్రభాకర్ జగిత్యాల పురపాలక సంఘ ఉపాధ్యక్షులుగా 20వ తేదీనాడు పోటీలేకుండా ఎన్నుకోబడినారు.

నల్లగొండ చైర్మన్ ఎన్నికపై పిటిషన్ దాఖలుకు నిర్ణయం

నల్లగొండ, అక్టోబర్ 23

నల్లగొండ మునిసిపల్ చైర్మన్ ఎన్నికను సవాలు చేస్తూ ఎన్నికల పిటిషన్ దాఖలు చేయాలని మునిసిపాలిటీలోని ప్రతిపక్షం నిర్ణయించినట్టు తెలిసింది.

ఎన్నికల చేయమావళి ప్రకారం ఎన్నికలకు ఏడు రోజులముందు నోటీసు జారీ చేయకపోవడంవల్ల నిరవధికంగా ఎన్నికల సమావేశం నుండి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసారు.

మునిసిపాలిటీలో ప్రతిపక్షానికి మెజారిటీ ఉన్నదని ప్రతిపక్షంలో 11 మంది సభ్యులు కలరని ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. వెంకటనారాయణ జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేసారు. హోదారీత్యా మునిసిపాలిటీలో సభ్యులైన శాసనసభ్యులు సభ్యుడు శ్రీ సి. హెచ్. శంకరరావు శాసన సభ్యుడు శ్రీ సి. హెచ్. శ్రీనివాసరావు కూడా ప్రతిపక్షానికే బలపరుస్తున్నారని ఈ ప్రకటనలో తెలియజేసారు

శ్రీయుతులు టి వెంకటనారాయణ, డాక్టర్ జెయ్ ఖాన్ వై పురుషోత్తమరెడ్డి, ఏ చూరి సోమయ్య తజీముసేన్ మహ్మద్ మునీర్ ఖాన్, మహ్మద్ జాన్, జి. బిక్షం, డాక్టర్ బి. సుదర్శనరావు శ్రీమతి మునూజ్ భాతూన్ శ్రీమతి బిలమ్మగార్లు ప్రతిపక్షంలో సభ్యులని ఈ ప్రకటనలో తెలియజేసారు.

ప్రతిపక్ష సభ్యులు ఇటీవల విమానశ్రమై మాజీ చైర్మన్ శ్రీ టి. వెంకటనారాయణను నాయకునిగా, డాక్టర్ జెయ్ఖాన్‌ను ఉపనాయకునిగా ఎన్నుకున్నారు

ఈ నెల 17వ తేదీన మునిసిపాలిటీ వైస్ చైర్మన్ పదవికి జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష సభ్యుడైన శ్రీ వై. పురుషోత్తమరెడ్డియే ఎన్నికయినారు.

దైవధ్యాన నిష్ఠలతో శిక్షణకు సేవాశ్రమం అధ్వర్యాన ఏర్పాట్లు

హైదరాబాద్, అక్టోబర్ 23

వచ్చేనెల 8వ తేదీనుండి జనవరి నెలాఖరువరకు హైదరాబాద్ జిల్లా జహీరాబాద్ పట్టణం కాలూ కొంగరావిరాల గ్రామంలోని శ్రీ సేవాశ్రమంలో ప్రజలకు దైవధ్యాన నిష్ఠలు, నియమాచరణలో శిక్షణ నిస్తారని శిక్షణ పొందదలచినవారు ఆశ్రమనిర్వాహకులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి వివరాలు తెలుసుకొనవచ్చునని ఆశ్రమంవారు జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

డిసెంబర్ ఆఖరులోగా వేతనాలు పెంచకపోతే ప్రత్యక్ష చర్య

మధ్యప్రదేశ్ జర్నలిస్టుల నిర్ణయం

ఇండోర్, అక్టోబర్ 23 (పి. టి ఐ)

కేంద్ర వేతనాల సంఘంసిఫార్సులలో సూచించిన మేరకు రాష్ట్రంలోని పత్రికలలో పనిచేయు జర్నలిస్టుల వేతనాలను వెంటనే పెంచాలనీ బోనస్ చట్టంకింద బోనస్ చెల్లించాలనీ జర్నలిస్టుల ఉద్యోగ పరిస్థితులు మెరుగు పర్చాలనీ, వారికి భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ మధ్యప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సర్వసభ్య సమావేశం తీర్మానాలను ఆమోదించింది

మధ్యప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సర్వసభ్య సమావేశాలు ఇక్కడ రెండు రోజులపాటు జరిగాయి. నిన్నటితో పూర్తి అయిన రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంపై తీర్మానాలను ఆమోదించడానికిముందు యూనియన్ నూతన నియమావళిని ఆమోదించింది.

రాష్ట్రంలోని పత్రికలయజమానులు ఈ సంవత్సరం పూర్తి అయ్యేలోగా వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలను వేజ్ బోర్డు సిఫార్సుల ప్రకారం పెంచకపోయినాతాత్కాలిక సహాయంచెల్లించకపోయినాప్రత్యక్ష చర్యకు సన్నద్ధ కావాలనీ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకుగానిలేక నిరవధిక సమ్మెకుగాని తయారైఉండాలని వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం జర్నలిస్టులకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలోని పత్రికల యజమానులు కేంద్ర ప్రభుత్వ శాసన నిబంధనలను పత్రికా సంస్థలలో అమలు పరచలేదని ఈ విషయంలో రాష్ట్రకార్మికశాఖ విఫలమైనట్లు ఆరోపిస్తూ సమావేశం తీర్మానం చేసింది.

పత్రికల యజమానులు జర్నలిస్టులపట్ల అవలంబిస్తున్న ఆ సహాయ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యులు మరో తీర్మానం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సత్వరమే యజమానులు సత్వర చర్యలు గైకొనేటట్లు చూడవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసారు.

వచ్చేనెల హైదరాబాద్ యూత్ లీగ్ వార్షికసభ

హైదరాబాదు, అక్టోబరు 23

హైదరాబాద్ యూత్ లీగ్ సర్వసభ్య సమావేశం శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగింది.

వచ్చేనెల 8వ తేదీన వార్షికసభ జరపాలని ఆసమావేశం నిర్ణయించింది. నగరంలోయువజనోద్యమాన్ని పటిష్టం చేసే నిమిత్తం ఈ లోగా సభ్యులను చేర్పించాలని కూడా ఆ సమావేశంలో నిర్ణయించారు.

వార్షికసభ నిర్వహణకుగాను శ్రీ యం. కె స్వామి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటైనది. ఆహ్వాన సంఘ కార్యదర్శిగా శ్రీ కె. నరసింగరావు ఎన్నికైనారు.

హరి ప్రసాదరాయ వర్ధంతి ఉత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, అక్టోబరు 23

